క్లుప్తంగా

నేడు సామూహిక కుంకుమార్చన

కార్వేటినగరం: మండలంలోని సురేంద్రనగరంలో ఉన్న వరదవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ఉమ్మడి చిత్తూరు జిల్లా వారి ఆధ్వర్యంలో సామూహిక లక్ష్మీ కుంకుమార్చన నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక క్షేమం కోరి మంగళవారం ఉదయం 10.30 గంటలకు లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన చేస్తామన్నారు. మధ్యాహ్నం శాత్తుమొర, చతుర్వేద పారాయణం, తీర్థగోష్ఠి, ప్రసాద వితరణ జరుగుందని పేర్కొన్నారు.

గడప వద్దకే వైద్య సేవలు


రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

శ్రీరంగరాజపురం: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్యసేవలు అందిస్తున్నట్లు డాక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి అన్నారు. మండలంలోని తయ్యూరు సచివాలయంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ కింద వైద్యం పొంది విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరీక్షించి, సలహాలిచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 65 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రల్లో గర్భిణులు, బాలింతలకు వైద్య సేవలు అందజేశారు. సర్పంచ్ వరదమ్మ, వైద్యాధికారి గౌరి, గౌస్, కార్యదర్శి జోత్స్న, ఎంఎల్‌పీహెచ్ చిత్రం, ఏఎన్ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.

టీకాలు తప్పనిసరి


టీకాలు వేస్తున్న డాక్టర్ మాధవి

గంగాధరనెల్లూరు: పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఎస్ఎస్‌కొండ పశువైద్యాధికారి డాక్టర్ మాధవి తెలిపారు. మండలంలోని అగరమంగళం వీరకనెల్లూరు గ్రామాల్లో సోమవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. డాక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్‌కొండ పరిధిలో మొత్తం 5,900 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 1,230 పశువులకు టీకాలు వేశామన్నారు. ఈనెలాఖరులోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రైతులు సహకరించాలని కోరారు.

ఆర్థిక సాయం


సుబ్రమణ్యం భార్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్ఐ, ఏఈ

వడమాలపేట: మండలంలోని ఓటీఆర్ కండ్రిగ ఎస్టీకాలనీ చెందిన సుబ్రమణ్యం కుటుంబానికి ట్రాన్స్‌కో ఏఈ, ఎస్ఐ ఇద్దరు కలిసి సోమవారం రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. సుబ్రమణ్యం గత నెల ఫిబ్రవరి 27 చేపలు వేటకు వెళ్లి ప్రమాదవసాత్తు మరణించాడు. మండల ట్రాన్స్‌కో ఏఈ భాస్కర్‌రాజు, ఎస్ఐ రామాంజనేయులు స్పందించి ఇద్దరు కలిసి సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

వంటగ్యాస్ ధర తగ్గించాలి

పాలసముద్రం: వంటగ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని సీపీఐ గంగాధరనెల్లూరు నియోజకవర్గ కార్యదర్శి మార్కొండయ్య డిమాండ్ చేశారు. సోమవారం బస్టాండ్ కూడలిలో వంటగ్యాస్ తగ్గించాలని కోరుతూ నిరసన చేపట్టారు. మార్కొండయ్య, కృష్ణయ్య, మురళి, పద్మజ, రాధాసింధు, కుప్పమ్మ, భరద్వాజ్, చంద్రబాబు, మునస్వామి పాల్గొన్నారు.

నిర్మాణాలు పూర్తి చేయండి

నింద్ర: మండలంలోని ఎలకాటూరు, కావునూరు గ్రామాల్లో పక్కాఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ శ్రీధర్‌రాజు అన్నారు. సోమవారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని కోరారు.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయోత్సవం


సంబరాలు చేసుకుంటున్న నేతలు

పుత్తూరు రూరల్: గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 విజయోత్సవం పురస్కరించుకుని సోమవారం నగరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నగరిలోని మంత్రి ఆర్కే రోజా నివాస ఆవరణలోని కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రారెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, ఎంపీపీ భార్గవి, జిల్లా నేత సంఘం అధ్యక్షుడు కన్నాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల క్రతువు.. ఏర్పాట్లు ముమ్మరం

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల మహా క్రతువు నడుస్తోంది. నగరి నియోజకవర్గంలోని 7,714 మంది ఓటర్ల మనస్సు గెలుచుకుని, విజయం సాధించేందుకు ప్రచారాస్త్రాలతో అభ్యర్థులు ముందుకు వెళుతున్నారు. ఈ సందడి.. ఎలక్షన్ కోలాహలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమవుతోంది. ఎన్నిక నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది.

పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల వివరాలు

మండలం	పోలింగ్ జరిగే ప్రాంతం	పోలింగ్ స్టేషన్లు	ఓట్ల సంఖ్య
నగరి	ప్రభుత్వ డిగ్రీకళాశాల	3	2,625
పుత్తూరు	ప్రభుత్వ డిగ్రీకళాశాల	3	2,838
వడమాలపేట	జెడ్పీ హైస్కూల్ (బాయ్స్)	1	824
విజయపురం	జెడ్పీహైస్కూల్ (విజయపురం)	1	770
నింద్ర	జెడ్పీ హైస్కూల్ (నింద్ర)	1	657
మొత్తం	----	9	7,714

- చురుగ్గా ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు
- నియోజకవర్గంలో 5 పోలింగ్ కేంద్రాలు 9 బూత్‌లు
- అధికారులతో ఆర్డీఓ, డీఎస్పీ సమావేశం


సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ, డీఎస్పీ

నగరి: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికల నిర్వహణకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సోమవారం బ్యాలెట్ బాక్స్‌లు వచ్చి చేరాయి. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో 5 పోలింగ్ ప్రదేశాలు, 9 పోలింగ్ స్టేషన్లు సిద్ధం చేశారు. ఇప్పటికే బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాతో ఫారం 7బీని నోటీసు బోర్డులో పొందుపరిచారు. ఆప్రూవల్ చేసిన ఓటర్ల జాబితాలోని ఓటర్లకు రెండురోజులుగా బీఎల్‌ఓలు, వార్డు రెవెన్యూ సెక్రటరీలు స్లిప్పులు అందజేస్తున్నారు. ఓటర స్లిప్పులు అందకపోతే సంబంధిత వీఆర్వోలను సంప్రదించేలా వివరాలు సైతం సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచారు.

ప్రణాళికా బద్ధంగా నిర్వహణ

ఎన్నికల నేపథ్యంలో ఆర్డీఓ సుజన, డీఎస్పీ రవికుమార్, నగరి మున్సిపల్ కమిషనర్, నింద్ర, విజయపురం మండలాల తహసీల్దార్‌లు, సీఐలు, ఎస్ఐలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. డీఎస్పీ రవి కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతాలు కలుగకుండా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. నగరి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, నగరి, నగరి రూరల్ సీఐలు శ్రీనివాసంతి, రాజశేఖర్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పురుషులతో సమానంగా స్త్రీలకు నిర్ణయాధికారం


మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

నగరి: మహిళల భాగస్వామ్యం పురుషులతో సమాన స్థాయికి రావాలంటే కుటుంబంలో నిర్ణయాధికారం పురుషులతో సమానంగా స్త్రీలకు లభించాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా కళాశాల మహిళా సాధికార విభాగం బాలిక హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశంలో మహిళా అక్షరాస్యత 65 శాతం మాత్రమే ఉండడం స్త్రీలు వెనకబాటును సూచిస్తోందన్నారు. ముఖ్యఅతిథి పుత్తూరు బార్ అసోసియేషన్ న్యాయవాది జానకి మాట్లాడుతూ బాలికలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా స్వావలంబన సాధించాలన్నారు. మహిళా హక్కుల రక్షణకు రాజ్యాంగంతోపాటు భారత ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల మహిళా విభాగం కన్వీనర్ డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ మహిళలు నిర్ణయాధికారం కలిగి ఉండాలని, స్వతంత్రంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పంకజ, చిన్నపాపమ్మ, సుహాసిని, శివలక్ష్మి, మునికుమారి, జేకేసీ సభ్యుడు లాల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యత పరిశీలన


రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ

నగరి: మండలంలోని నంబాకం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యతను ఎంఈఓ శ్రీదేవి పరిశీలించారు. సోమవారం పాఠశాలకు వెళ్లిన ఆమె 1, 2వ తరగతులకు ప్రభుత్వం అందించిన టీఎల్ఎం మెటీరియల్‌ను విద్యార్థులు ఏ విధంగా అర్థం చేసుకుంటున్నారన్న విషయమై ఆమె ప్రశ్నలు అడిగి పరిశీలించారు. అధికశాతం విద్యార్థులు వాటికి చక్కగా సమాధానం చెప్పడంతో ఉపాధ్యాయులను ఆమె ప్రశంసించారు. అనంతరం మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్ల నిర్వహణ, రికార్డుల నిర్వహణలను పరిశీలించారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు


కోడెగిత్తలను పరిశీలిస్తున్న డీపీఎం వాసు

పాలసముద్రం: ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చని చిత్తూరు ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం వాసు తెలిపారు. సోమవారం శ్రీకావేరి రాజుపురంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులకు టీటీడీ సహకారంతో ఏడు జతల కోడెగిత్తలు ఉచితంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ కోడెగిత్తలను పెంచుకుని, మడకలు దున్నుకుని జీవనం సాగించవచ్చని తెలిపారు. అలా కాకుండా గిత్తలను ఎవరికైనా విక్రయిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఒక వేళ అనారోగ్యంతో మృతి చెందితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి, అధికారులు, పశువైద్యాధికారి సమక్షంలో పూడ్చిపెట్టిన ఫొటో తీసి, టీటీడీకి అందజేయాలని చెప్పారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

వెదురుకుప్పం: మండలంలోని దిగువగెరిగదొనలో రూ.4 లక్షలతో సిమెంటు రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఇటీవల మాంబేడు సచివాలయ పరిధిలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో సిమెంటు రోడ్డు నిర్మించాలని స్థానికులు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని కోరారు. దీంతో అధికారులు స్పందించి దిగువగెరిగదొన దళితవాడ, ఆదిఆంధ్రవాడ గ్రామాల్లో రూ.4 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, స్థానిక నాయకులు కేశవులు, వెంకటాచలం పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి


క్రీడలను ప్రారంభిస్తున్న విజయకుమార్

పెనుమూరు(కార్వేటినగరం): గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి విజయకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కేసీ పల్లె పంచాయతీ ఉప్పిలిపల్లెలో నిర్వహించిన ఒక్కరోజు వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అన్ని రకాలైన క్రీడల్లోనూ యువతరం ముందంజలో ఉండాలని సూచించారు. వాలీబాల్ క్రీడల్లో కార్వేటినగరం జట్టు ప్రథమ స్థానం, ఉప్పిలిపల్లి ద్వితీయ, వేల్కూరు జట్టు తృతీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. ప్రథమ బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.7 వేలు, తృతీయ బహుమతి రూ.3 వేలు అందజేశారు. వాలీబాల్ క్రీడల నిర్వహణకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూదిమోహన్, జిల్లా పార్లమెంట్ యూత్ కార్యదర్శి విజయకుమార్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ సమావేశాలు నిర్వహించండి

పుత్తూరు రూరల్: గ్రామాల్లో ఎస్సీ,ఎస్టీ సమావేశాలు నిర్వహించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) సభ్యులు సోమవారం తహసీల్దార్ రోశయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ నరేంద్రబాబు, సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి వాసుదేవరావు, తిరుపతి ఇన్‌చార్జి గోపి, ఆ సంఘం పుత్తూరు పట్టణ అధ్యక్షుడు మునివేలు మాదిగ, నాయకులు క్రిష్, పవన్‌కుమార్, సాయి, బాబు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంపై విమర్శలు అర్థరహితం

వెదురుకుప్పం: టీడీపీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చిట్టిబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిపై విమర్శలు చేయడం అర్థరహితమని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామసాని పద్మనాభరెడ్డి అన్నారు. నారాయణస్వామి చరిత్ర గురించి మీకేమి తెలుసని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంపై చిట్టిబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం వెదురుకుప్పంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నారాయణస్వామి పేదల పక్షాన పోరాడి, వారి హక్కుల కోసం నిలబడిన వ్యక్తిగా అంచలంచెలుగా ఎదిగిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం


బోరుకు అమర్చుతున్న కొత్త మోటారు

వెదురుకుప్పం: మండలంలోని బొమ్మయ్యపల్లె పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ చొక్కా గోవిందయ్య అన్నారు. సోమవారం బొమ్మయ్యపల్లె దళితవాడలో ఉన్న బోరుకు కొత్త మోటారు, తెట్టుగుండ్లపల్లెలో కొత్తగా పైపులైను ఏర్పాటుతోపాటు బోరుకు కొత్త మోటారును అమర్చారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జెడ్పీ నిధులతో గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు పనులు చేస్తున్నామని చెప్పారు.

పారిశుద్ధ్యం మెరుగుపరచండి

నగరి(విజయపురం): ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్య మెరుగుపై దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి సురేంద్రకుమార్ తెలిపారు. సోమవారం విజయపురంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తలను వేరు చేయాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో పెడదిబ్బలు, చెత్తకుప్పలు వేయకూడదన్నారు. అనంతరం గ్రామ సమీపం ఉన్న పెడదిబ్బలు, పిచ్చిమొక్కలను తొలగించారు.

జ్వరాలపై ఆరా


ఏరియా ఆస్పత్రిలో సిబ్బందికి సూచనలిస్తున్న డాక్టర్ రవిరాజు

నగరి: ప్రస్తుతం ప్రజలకు సోకుతున్న జ్వరాలు రోజులపై జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు సోమవారం నగరి ఏరియా ఆసత్రికి విచ్చేసి ఆరా తీశారు. వైద్యులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఊపిరి పీల్చుకుంటుండగా దాదాపు అదే లక్షణాలతో ఉండడంతో ప్రజలు ఆందోళకు గురవుతున్నారని, అయితే ఈ జ్వరాలకు భయపడాల్సిన పనిలేదన్నారు. ప్రస్తుతం వచ్చే జ్వరాల్లో చాలా వరకు ఇన్ఫ్లుయంజా ఎ ఉపరకం హెచ్3ఎన్2 వైరస్ కారణమని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ గుర్తించిందన్నారు. సాధారణ జ్వరంతోపాటు నిరంతరం దగ్గు రావడం, కొందరిలో శ్వాసకోశ సమస్యలుండడం ఈ వైరస్ ముఖ్య లక్షణాలన్నారు. విచక్షణారహితంగా యాంటీబయాటిక్స్ వాడకూడదన్నారు. సీజనల్ జ్వరం 3 రోజుల్లో తగ్గితే వైరస్ వల్ల వచ్చే జ్వరం ఐదు నుంచి ఏడు రోజుల్లోపు తగ్గుతుందన్నారు. దగ్గు మూడు వారాల వరకు కొనసాగుతుందన్నారు. చేతులు క్రమం తప్పకుండా సబ్బుతో కడుక్కోవడం, లక్షణాలున్నవారు మాస్కులు ధరించడం, వీలైనంత ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవడం చేయాలన్నారు. చేతులు కలపడాలు, ఆలింగనాలు చేయకూడదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదన్నారు. స్వీయ వైద్యం చేసుకోవద్దని వైద్యులను సంప్రదించి మాత్రమే మందులు వాడాలన్నారు. జ్వరం తగ్గేవరకు ఇతరులకు దూరంగా ఉండాలన్నారు.

రైతులకు శిక్షణ

నింద్ర: నూతన సాంకేతిక పద్ధతులతో పంట సస్యరక్షణకు డ్రోన్ సహాయంతో మందులు పిచికారీపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం అగరంపేట, మంగళగిరి కండ్రిగలో తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారు పంట సస్యరక్షణపై రైతులకు శిక్షణ ఇచ్చారు. శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, దివ్య, రామ్‌కుమార్, అనూష పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి


పుత్తూరు: ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్


వెదురుకుప్పంలో నేతల ప్రచారం

పుత్తూరు రూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ ఏ.హరి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం రాత్రి పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉండదని, బ్యాలెట్ పేపర్‌లో మన అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి పేరుకు ఎదురుగా ఉన్న బాక్స్‌లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: వైఎస్సార్ సీపీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్ శివప్రకాష్ రాజు, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ తెలిపారు. సోమవారం మండలంలోని రాచపాళెం, సన్నగుంట గ్రామాల్లో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్‌తో కలసి పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. అనంతరం పెనుమూర్ మార్కెట్ చైర్మన్ కమలాకర్‌రెడ్డికి సన్మానం చేశారు.

నగరిలో..

నగరి: మండలంలోని ఓజీ కుప్పం, కృష్ణాపురం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ హరి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, పీఏసీఎస్ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, మధు, సచివాలయ కార్యదర్శి సుబ్రమణ్యం, రామ్‌దాసు, వెంకటేశు, జ్యోతి, ప్రదీప్‌యేసు తదితరులు పాల్గొన్నారు.

వడమాలపేటలో..

వడమాలపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న శ్యామ్‌ప్రసాద్ రెడ్డి గెలిపించాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సురేష్‌కుమార్ కోరారు. సోమవారం బట్టీకండ్రిగ, ఏఎం పురంలో ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఉమాపతి, రమేష్, సుబ్రమణ్యం రాజు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు రమణప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండలంలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ప్రచారం చేశారు. గృహసారథుల మండల కన్వీనర్ బాలసుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్ అన్నారు. సోమవారం మాంబేడు, పచ్చికాపల్లం, పెరుమాళ్లపల్లె, బొమ్మయ్యపల్లె, దేవరగుడిపల్లె గ్రామ సచివాలయాలు, ఆర్‌కేఎంపురం, పచ్చికాపల్లం, తిరుమలయ్యపల్లె, దేవళంపేట ప్రచారం నిర్వహించారు. నాయకులు పురుషోత్తం, గుణశేఖర్, లోకనాథరెడ్డి, బండి గోవర్ధన్‌రెడ్డి, బట్టె సుబ్రమణ్యం, పద్మనాభరెడ్డి, ధనంజయరెడ్డి, రామయ్య, గోవిందయ్య, ఆశీర్వాదం, విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. సోమవారం పార్టీ మండల కన్వీనర్ ధనంజయవర్మతో కలసి సురేంద్రనగరం, డీఎంపురం, కొటార్వేడు, గోపిశెట్టిపల్లి, కొల్లాగుంట, ఆళత్తూరు, కత్తెరపల్లెలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కార్తీక్‌రెడ్డి, శేఖర్‌రాజు, వెంకటరత్నం, వెంకటేష్, పట్టాభిరెడ్డి, పురుషోత్తం రాజు, పురంధర్, విజయకుమార్, రాజ పాల్గొన్నారు.

నీటి సమస్యల పరిష్కారానికి ముందస్తు చర్యలు


మాట్లాడుతున్న ఎంపీపీ శ్యామల

పాలసముద్రం: మండలంలోని ప్రజలు వచ్చే వేసవిలో తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడకుండా సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఎస్ శ్యామల, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్ విద్యావతి అధ్యక్షతన సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని సూచించారు. పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్ల ద్వారా అయినా వారానికి మూడు రోజులు నీరు సరఫరా చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున గ్రామాల్లో సమస్యలుంటే ఎంపీడీఓ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు శేఖర్ యాదవ్, పుష్ప, ఎంపీటీసీ సభ్యులు గోవిందరాజులు, లిఖిత, కోఆప్షన్ సభ్యుడు జ్ఞానవేలు, సర్పంచ్‌లు గాలి మహేష్ బాబు, శోభ, అనురేఖ, నరసింహరాజు, లిల్లీ, అయ్యప్ప, డీటీ మధుబాబు, ఏఓ ఢిల్లీ ప్రసాద్, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, పశువైద్యాధికారి యసశ్వీ, ఐకేపీ ఏపీఎం ఫరీద్‌మస్తాన్ పాల్గొన్నారు.

దంతాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం


మాట్లాడుతున్న హెచ్‌ఎం రవిశేఖర్‌రెడ్డి

వడమాలపేట: చిన్న వయస్సు నుంచే దంతాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆర్.ఎస్ జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం రవిశేఖర్‌రెడ్డి తెలిపారు. వడమాలపేట మండలం తడుకులోని ఆర్ఎస్ జెడ్పీపాఠశాలలో సోమవారం జాతీయ దంత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచి దంత సంరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కూల్ డ్రింక్స్, ఐస్ క్రీములు, చాక్లెట్ తినడంతో దంతాలపై ఉండే ఎనామిల్ దెబ్బతింటుందని తెలిపారు. దంతాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడంతో నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం ఇందుమతి, నర్సులు, జిల్లా సైన్సు ఆఫీసర్ భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వ సభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ అనితారెడ్డి

గంగాధరనెల్లూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. ఎంపీపీ అనితారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు సమస్యలపై చర్చించకూడదని అధికారులు తెలియజేయడంతో సమావేశం తొందరగా ముగించారు. కేవలం అధికారులు మాత్రం సూచనలు చేశారు. ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ భూతగాదాలపై ఎక్కువ కేసులు నమోదవుతున్నాయన్నారు. పీహెచ్‌సీ డాక్టర్ షర్మిళ మాట్లాడుతూ మంచు ఎక్కువ కురుస్తుండడంతో జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. మంచులో తిరగకూడదని సూచించారు. ఇక ఎండలు సైతం ఎక్కువ అయ్యేందుకు ఆస్కారం ఉందన్నారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంపీపీ అనితారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో ఎంపీడీఓ శ్రీదేవి, తహసీల్దార్ ఇన్బనాథన్, వైస్ ఎంపీపీలు హరిబాబు, బేబి పాల్గొన్నారు.

9న జాబ్ మేళా

నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆర్కే ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో ఈ నెల 9వ తేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.వేణుగోపాల్ తెలిపారు. రేణిగుంట సమీపంలోని డిక్సన్ కంపెనీలో ఎలక్ట్రానిక్ టీవీ మ్యానుఫ్యాక్చరింగ్ ఆపరేటర్ ఉద్యోగాల కోసం కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 19-30 ఏళ్ల లోపు వయస్సు కలిగి, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ పాస్ గానీ ఫెయిల్ గానీ అయిన స్త్రీ పురుష అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యేటప్పుడు ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ జిరాక్స్, మూడు పాస్ పోర్టు సైజ్ ఫొటోలు తీసుకురావాలన్నారు. వివరాలకు 9840332850, 9640408264 నంబర్లలో సంప్రదించాలన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి


సాంబారు రుచి చూస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు

వెదురుకుప్పం: విద్యార్థులకు నాణ్యమైన భోజనం చేసి పెట్టాలని జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్ అన్నారు. మండలంలోని పచ్చికాపల్లం జెడ్పీ హైస్కూల్‌లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం పథకాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. సాంబారు రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం వంటలు తయారు చేయాలన్నారు. నాణ్యతలో రాజీ పడకూడదని వంట నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆయన వెంట మాంబేడు ఎంపీటీసీ సభ్యుడు గుణశేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బట్టె సుబ్రమణ్యం, పద్మనాభరెడ్డి, ధనంజయరెడ్డి, విజయ్ ఉన్నారు.